క్లుప్తంగా

'ఈజీఎస్'ను వినియోగించుకోవాలి



బచ్చన్నపేట: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అర్హత కలిగిన వారందరూ వినియోగించుకోవాలని ఎంపీడీఓ రఘురామకృష్ణ అన్నారు. గురువారం మండలంలోని నారాయణపురంలో పలు పల్లె ప్రగతి పనులను పరిశీలించి ఈజీఎస్ పనులను తనిఖీ చేశారు. గ్రామ సర్పంచ్ మాసపేట రవీందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి దేవీ ప్రసాద్, ఫీల్డ్ అసిస్టెంట్ అనిల్‌కుమార్, ఈజీఎస్ కూలీలు పాల్గొన్నారు.

చిల్పూరు: జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని జాబు కార్డు కలిగిన వారు తప్పక వినియోగించుకోవాలని ఉపాధిహామీ ఏపీఓ మోహన్‌రావు అన్నారు. మండలంలోని కృష్ణాజీగూడెంలో గురువారం ఉపాధి పనులను ఆయన పరిశీలించారు.

ఎన్నిక



నర్మెట: కాంగ్రెస్ మండల శాఖ ఓబీసీ సెల్ అధ్యక్షుడిగా బండి అశోక్ ఎన్నికయ్యారు. ఓబీసీ రాష్ట్ర చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ ఆదేశం మేరకు పీసీసీ మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య సూచనలతో లొక్కుంట్ల ప్రవీణ్ గురువారం అశోక్‌కు నియామకపత్రం అందజేశారు. పార్టీ మండల శాఖ అధ్యక్షుడు జంగిటి అంజయ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాసంపల్లి లింగాజి, నాయకులు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి



బచ్చన్నపేట: తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర మహా సభలను విజయవంతం చేయాలని ఆ సంఘం మండల కార్యదర్శి మిన్నాలపురం ఎల్లయ్య అన్నారు. ఈ మేరకు గురువారం మండలంలోని కట్కూర్‌లో మహాసభల వాల్ పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. జనగామ పట్టణంలో ఈ నెల 29, 30వ తేదీల్లో నిర్వహించే మహా సభలకు రజకులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. మిన్నాలపురం కనుకయ్య, ఆలేటి తిరుపతి, రాములు, బిక్షపతి, కాసర్ల సిద్దిరాములు, ఎల్లయ్య, శ్రీకాంత్, నరేష్, రాజు, రాజయ్య, రవి పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి



జనగామ: రఘునాథపల్లి/దేవరుప్పుల/జఫర్‌గఢ్: టీడీపీ బలోపేతానికి కృషి చేస్తామని ఆ పార్టీ నాయకులు అన్నారు. జనగామ పట్టణంలో, పలు మండల కేంద్రాల్లో మాజీ సీఎం చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. పార్టీ జనగామ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రామిని హరీష్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి, చంపక్ హిల్స్ ఎంసీహెచ్‌లో పేషెంట్లకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆర్టీసీ చౌరస్తా పోలీసు కంట్రోల్ రూం ఆవరణలో కేక్‌కట్ చేసి, సుమారు వెయ్యి మందికి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆర్టీసీ చౌరస్తాలో పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి సంబురాలు చేసుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో పట్టణ అధ్యక్షుడు కొత్తపల్లి సమ్మయ్య, నాయకులు పరకాల శ్రీనివాస్‌గౌడ్, చీకట్ల నవీన్ గౌడ్, తాళ్ళపల్లి ఏల్లేష్, ఏ.దుర్గప్రసాద్, బైరు బాబు, నామాల శ్రీనివాస్‌గౌడ్, బొక్క రామచంద్రయ్య, దామెర వెంకటేశ్వర్లు, రావర్తి యాకయ్య, కొంగరి నర్సింగరావు, ఎడ్ల బాలమ్మ, కొడగాని కుమారస్వామి, బోనగిరి భిక్షపతి, సిహెచ్ సోమనర్సయ్య, కాసర్ల ఏలియా తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికుడికి గాయాలు

పాలకుర్తి టౌన్: ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుంచి పడి గీత కార్మికుడికి తీవ్రగాయాలైన సంఘటన గురువారం మండలంలోని గూడూరులో జరిగింది. తాటి చెట్టు ఎక్కిన గీత కార్మికుడు యాదయ్య కింద పడ్డాడని, ఆ వెంటనే పక్కనే ఉన్న బావిలో పడడంతో బలమైన గాయాలు కాగా మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎంకు తరలించినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. గాయపడిన యాదయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు మూల మహేష్‌గౌడ్ డిమాండ్ చేశారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

పాలకుర్తి టౌన్: మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సహకారంతో మండల కేంద్రంలో ఈద్గా ప్లాట్‌ఫాం అభివృద్ధికి రూ. 5 లక్షల నిధులు మంజూరు చేయగా గురువారం జిల్లా కౌఆప్షన్ సభ్యుడు ఎండీ మదార్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మదార్ మాట్లాడుతూ ముస్లింల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఎండీ సర్వర్‌ఖాన్, ఎండీ సలీం, అబ్బాస్‌ఆలీ, సలాం ఉన్నారు.

రైతు బాంధవుడు సీఎం కేసీఆర్

● ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య



స్టేషన్‌ఘన్‌పూర్: ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాజయ్య

స్టేషన్‌ఘన్‌పూర్: ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల పాలిట దైవంలా రైతు బాంధవుడిగా పనిచేస్తున్నాడని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. మండలంలోని నమిలిగొండ గ్రామంలో సెర్ప్, డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో మహిళా సంఘాల ద్వారా నిర్వహించే ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ముందుగా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన కంటివెలుగు రెండో విడత శిబిరాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. అదేవిధంగా తాటికొండలో మహిళా సంఘాల ద్వారా నిర్వహించే ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని, గాలిగుట్ట తండా వద్ద సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ద్వారా రూ.కోటితో నిర్మాణం చేయనున్న బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఆయా కార్యక్రమాల్లో జెడ్పీటీసీ మారపాక రవి, వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి, సర్పంచ్‌లు ద్యాగల ఉప్పలస్వామి, చల్లా ఉమాసుధీర్‌రెడ్డి, మాలోతు లలిత, ఏఎంసీ చైర్మన్ గుజ్జరి రాజు, ఐకేపీ ఏపీఎం కవిత, ఏఓ చంద్రన్‌కుమార్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

గిట్టుబాటు ధర పొందండి

లింగాలఘణపురం: ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు విక్రయించి గిట్టుబాటు ధర పొందాలని ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య కోరారు. మండలంలోని క్లాం పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అంతేకాకుండా రూ.33,03,828 కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే రాజయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వంశీధర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఉపేందర్, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాసు, మార్కెట్ డైరెక్టర్ అంజనేయులు, నాయకులు నాగేందర్, భాగ్యలక్ష్మి, తహసీల్దార్ అంజయ్య, పీఏసీఎస్ సీఈఓ మల్లేశం తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా క్లాంలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లు పంపిణీ చేయాలని ఎమ్మెల్యే రాజయ్య కార్యక్రమాన్ని అడ్డుకొనేందుకు వచ్చిన వారిని పోలీసులు అడ్డుకొని వెనక్కి పంపించారు.

రైతును రాజు చేయడమే లక్ష్యం

జఫర్‌గఢ్: రైతును రాజును చేయాలన్న లక్ష్యంతో సీఎం కేసీఆర్ ముందుకు సాగుతున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పేర్కొన్నారు. ఐకేపీ, సహకార సొసైటీల ఆధ్వర్యంలో మండలంలోని తిడుగు, ఉప్పుగల్లుల్లో ఏర్పాటు చేసిన ధాన్య కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం సింగిల్ విండో చైర్మన్ తీగల కర్ణాకర్‌రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జెడ్పీటీసీ సభ్యురాలు ఇల్లందుల బేబి శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, సర్పంచ్ చంద స్వప్న, ఎంపీటీసీ సభ్యురాలు రజిత, వైస్ ఎంపీపీ కనకయ్య, డీటీ రామారావు తదితరులు పాల్గొన్నారు.

నేడు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్న ఎమ్మెల్యే

రఘునాథపల్లి: మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే రాజయ్య ప్రారంభిస్తారని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వారాల రమేష్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు.

మత సామరస్యానికి ప్రతీక రంజాన్

చిల్పూరు: మతసామరస్యానికి ప్రతీక రంజాన్ అని జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి, ఎమ్మెల్యే రాజయ్య అన్నారు. మండలంలోని వెంకటాద్రిపేటలో గురువారం రాత్రి ముస్లింలకు రంజాన్ దుస్తుల పంపిణీ, ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఎస్‌కే రహీం అధ్యక్షత వహించారు. తహసీల్దార్ విమల, ఆర్‌ఐ శ్రీనివాస్, సర్పంచ్ రఘుపతి, ఎంపీటీసీ కుమార్, ఉస్మాన్, అహ్మద్ ఉన్నారు.

ముస్లింలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం

జఫర్‌గఢ్: రాష్ట్ర ప్రభుత్వం ముస్లింలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తుందని ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అన్నారు. గురువారం మండలం కేంద్రంలోని జమా మసీద్‌లో ముస్లింలకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, ఎంపీటీసీ బేబి, జ్యోతి రజిత, నజీర్, సోమశేఖర్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

సర్వ మతాల సారం ఒక్కటే



ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎంపీపీ కళింగరాజు

బచ్చన్నపేట: మత సామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ విందు నిలుస్తుందని, సర్వ మతాల సారం ఒక్కటేనని రైతుబంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఇర్రి రమణారెడ్డి అన్నారు. గురువారం మండల వాసి, బీఆర్‌ఎస్ నాయకులు జిల్లా సందీప్ మండల కేంద్రంలోని మసీద్‌లో ఘనంగా ఇఫ్తార్ విందును ముస్లింలకు ఇచ్చారు. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ ముస్లింలకు పవిత్ర మాసమైన రంజాన్ నెలలో విందును ఇస్తే ఆ అల్లాకు సేవ చేసినట్టేనని అన్నారు. నాయకులు జిల్లా సందీప్ ప్రతి సంవత్సరం ముస్లింలకు ఇఫ్తార్ విందును ఇస్తున్నారని, ఈ సారి కూడా 200 మందికి విందును ఇచ్చారని తెలిపారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు బొడిగం చెంద్రారెడ్డి, జిల్లా నాయకులు గిరబోయిన అంజయ్య, మండల కోఆప్షన్ సభ్యులు షబ్బీర్, నాయకులు జిల్లా రాజేశ్వర్, బొమ్మెన సందీప్, వడ్డేపల్లి ఉపేందర్‌రెడ్డి, జావీద్, గంధమల్ల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలకు పెద్దపీట

జనగామ రూరల్: ముస్లింలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎంపీపీ మేకల కళింగరాజు అన్నారు. గురువారం మండలంలోని శామీర్‌పేటలో ఎంపీపీ ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కళింగరాజు మాట్లాడుతూ ముస్లింల కోసం ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తుందన్నారు. సర్పంచ్ స్వరూప, వార్డు సభ్యులు వరలక్ష్మి, సమ్మయ్య, సంపత్‌కుమార్, ఉప్పలయ్య, దానియల్, ప్రసాద్, నజీరుద్దీన్, అన్వర్, షాజిత్, సర్వర్, రియాజ్, ముస్లిం మత పెద్దలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు అధిగమించి ముందుకు సాగాలి



అమ్మవారిని దర్శించుకున్న చంద్రకుమార్

తరిగొప్పుల: ప్రతీ మనిషి జీవితంలో సమస్యలు తాత్కాలికమని, వాటిని అధిగమించి జీవితంలో ముందుకు సాగాలని హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బెజ్జారం చంద్రకుమార్ అన్నారు. ఉస్మానియా ప్రొఫెసర్ తాటికొండ వెంకట్రాజంతో కలిసి ఆయన గురువారం మండలంలోని అంకుషాపూర్‌లోని దుర్గామాత అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు. అనంతరం సర్పంచ్ ముక్కెర బుచ్చిరాజ్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమాజంలో ప్రతీ ఒక్కరూ సమానమని, ఎవరినీ తక్కువగా చూడరాదన్నారు. రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ చిలువేరు యాదగిరి, పారిశ్రామికవేత్త మోహన్‌రావు, నూకల కృష్ణమూర్తి, మాదాసు భిక్షపతి, సాంబారి కృష్ణమూర్తి పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేయాలి



ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న డీఈఓ

స్టేషన్‌ఘన్‌పూర్: విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయినిలు అంకితభావంతో పనిచేయాలని, పాఠశాలలో ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలని విద్యాశాఖాధికారి రాము తెలిపారు. మండలంలోని నమిలిగొండ శివారు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని డీఈఓ గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలు, రికార్డులు, రిజిష్టర్లను పరిశీలించారు. అనంతరం పాఠశాల ఎస్‌ఓ రేణుక అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఉపాధ్యాయుల సమావేశంలో డీఈఓ మాట్లాడారు. వచ్చే విద్యాసంవత్సరానికి పాఠశాలలో ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ చేపట్టి నమోదు శాతాన్ని పెంచాలన్నారు. కస్తూర్బా పాఠశాల, కళాశాలలో నిరుపేదలు, తల్లిదండ్రులు లేని పిల్లలు విద్యను అభ్యసిస్తారని, విద్యార్థులను అక్కున చేర్చుకుని ఉపాధ్యాయినిలు బాధ్యతగా పనిచేయాలన్నారు. తరగతిలోనే భావి భారత సమాజ నిర్మాణం జరుగుతుందని, విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో డీసీఈబీ సెక్రటరీ చంద్రభాను, అసిస్టెంట్ సెక్రటరీ రామరాజు, మండల నోడల్ అధికారి అజామోహినొద్దీన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

దేవరుప్పుల: మండలంలోని రంభోజిగూడెంకు చెందిన పుప్పాల సామయ్య మృతి చెందాడు. కాగా, బాధిత కుటుంబానికి చిన్నమడూరు మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో రూ.5 వేల ఆర్థిక సాయం అందించారు. నాయకులు యాది అంజయ్య, ఏడ్ల యాదయ్య, రాగుల సోమరాములు, మైదం వృక్కోదర్, ఉప్పలయ్య పాల్గొన్నారు.

బియ్యం అందజేత



దేవరుప్పుల : మండల కేంద్రానికి చెందిన లొడంగి యాదమ్మ గుండెపోటుతో మృతి చెందింది. కాగా, బాధిత కుటుంబాన్ని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ పరామర్శించి అరక్వింటాల్ బియ్యాన్ని అందజేశారు. లొడంగి వెంకటేశ్వర్లు, ఆకుల మల్లయ్య, అంబాల యాకన్న ఉన్నారు.

పేదల ఆరోగ్యానికి సీఎంఆర్‌ఎఫ్ భరోసా



చెక్కు అందజేస్తున్న సర్పంచ్ శ్రీలత

కొడకండ్ల: నిరుపేదల ఆరోగ్యానికి సీఎంఆర్‌ఎఫ్ భరోసాగా నిలుస్తుందని సర్పంచ్ దండెంపల్లి శ్రీలత అన్నారు. గురువారం నర్సింగాపురం గ్రామానికి చెందిన ముత్యం సోమనర్సయ్యకు మంజూరైన రూ.లక్ష సీఎంఆర్‌ఎఫ్ చెక్కును ఆమె అందజేశారు. బీఆర్‌ఎస్ యూత్ అధ్యక్షుడు సతీష్‌గౌడ్, ఉపసర్పంచ్ శ్రీనివాస్, ఎల్లగౌడ్, మధు ఉన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ



వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

జనగామ: జనగామ మండలం వడ్లకొండలో నేడు (శుక్రవారం) నిర్వహించనున్న బలగం సినీ తారల అభినందన సభ పోస్టర్‌ను మూవీ ఫేం కొముయ్య గురువారం ఆవిష్కరించారు. సాయంత్రం 5 గంటలకు వడ్లకొండలోని ఓ ప్రైవేటు స్కూల్‌లో సభ నిర్వహించనున్నట్లు ఐక్యవేదిక కన్వీనర్ జి. కృష్ణ, కో కన్వీనర్ పెట్లోజు సోమేశ్వరాచారి, జనగామ రచయితల సంఘం ప్రతినిధి అయిలా సోమ నర్సింహచారి తెలిపారు.

విద్యాలయాల అభివృద్ధే లక్ష్యం



విద్యార్థులకు మగ్గులు, బక్కెట్లు అందజేస్తున్న సంస్థ ప్రతినిధులు

లింగాలఘణపురం: విద్యాలయాల అభివృద్ధే లక్ష్యంగా మారి స్వచ్ఛంద సంస్థ పని చేస్తుందని అవేర్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ వెంకన్న అన్నారు. గురువారం మండలంలోని వనపర్తి, జీడికల్ పాఠశాలల్లో రూ.2.80 లక్షలతో మరుగుదొడ్ల పునర్నిర్మాణం చేయడం జరిగిందని, అంతేకాకుండా పరిశుభ్రతకు అవసరమయ్యే వస్తువులను విద్యార్థులకు పంపిణీ చేశారు. మారి స్వచ్ఛంద సంస్థ ఫీల్డ్ ఆఫీసర్ భాస్కర్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నర్సింహ్ములు, మల్లికార్జున్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న కంటివెలుగు శిబిరాలు



కొడకండ్ల: శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ జ్యోతి

తరిగొప్పుల: అంధత్వ నివారణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటివెలుగు కార్యక్రమం కొనసాగుతోంది. మండలంలోని నర్సాపూర్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ బెల్లపు రాజు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దృష్టిలోపం ఉన్న ప్రతి ఒక్కరూ కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ అన్నారు. ఎంపీటీసీ తుపాకుల మంగ, ఉప సర్పంచ్ అల్లిబిల్లి మహేందర్, డాక్టర్లు రవితేజ, విజయ్‌కుమార్, శ్రీవాణి, ల్యాబ్ టెక్నీషియన్ వేణు, ఏఎన్‌ఎంలు ప్రేమ, ఆసియా బేగం, అంగన్‌వాడీ టీచర్ తుపాకుల వనిత, ఆశ వర్కర్లు శోభ, శాతర్ల కనకలక్ష్మితోపాటు తదితరులు పాల్గొన్నారు.

కంటివెలుగును వినియోగించుకోవాలి

కొడకండ్ల: కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకోవాలని ఎంపీపీ జ్యోతి కోరారు. గురువారం లక్ష్మక్కపల్లిలో సర్పంచ్, ఎంపీటీసీలు శోభారాణి, రాంకోటిలతో కలిసి ఆమె కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. డాక్టర్ స్నేహలత, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు కాటూరి కృష్ణమూర్తి, సొసైటీ డైరెక్టర్ ఉప్పలయ్యగౌడ్, కిష్టయ్య, పర్శరాములు, శ్రీనివాస్, అంజయ్య, సోమన్న, ఎఎన్‌ఎం శోభ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న యాకూబ్ హుస్సేన్

పాలకుర్తి: ఆత్మీయ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని రెండో ఎస్సై యాకూబ్ హుస్సేన్ అన్నారు. మండలంలోని ఈరవెన్నులో సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ సేవాగుణాన్ని అలవర్చుకోవాలని తెలిపారు. వేసవిలో ప్రయాణికులకు, గ్రామస్తులకు చలివేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ నిర్మల, సంస్థ సభ్యులు బిర్రు సోమేశ్వర్, అనుముల మహేందర్, ముసుకు కేశవరావు, ఏదునూరి మదార్, అనంతుల పురుషోత్తం, జక్కుల రాజు, యార రాజు, బిర్రు వెంకటేశ్వర్లు, తొడుసు మల్లేష్, కారోబార్ కుమార్, సింగిరెడ్డి ఉపేందర్, బాబు, మహ్మద్ పాషా, మహేష్, సత్యం, అజీమ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

పాలకుర్తి టౌన్: జాతీయ అగ్నిమాపక భద్రతా వారోత్సవాల సందర్భంగా మండల కేంద్రంలోని ప్రగతి విద్యాలయంలో అగ్ని ప్రమాదాల నివారణపై విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక కేంద్రం అధికారి లేదాళ్ళ దయాకర్ ఆధ్వర్యంలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 14 నుంచి 20 వరకు జాతీయ అగ్నిమాపక భద్రతా వారోత్సవాల సందర్భంగా ప్రజలకు, విద్యార్థులకు, వ్యాపారులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. ప్రగతి విద్యాలయం ప్రిన్సిపాల్ వీరమనేని వెంకటేశ్వర్‌రావు, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

ఆదర్శం.. ఈ ఉపాధ్యాయులు



పాఠశాలలో వేయించిన చిత్రాలు

నర్మెట: ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయలు సమయానికి రావడం.. పాఠాలు చెప్పడం.. ఇంటికి వెళ్లిపోవడం.. నిత్య కృత్యం. అయితే మండల పరిధి రాళ్లబాయితండా ఎంపీపీఎస్ హెచ్‌ఎం జె.సత్యనారాయణ, సహోపాధ్యాయురాలు ఆర్.మాధవి ప్రత్యేకమనే చెప్పవచ్చు. విద్యార్థుల్లో సృజనాత్మకతను పెపొందించేందుకు చేస్తున్న కృషి ఇందుకు నిదర్శనం. బోధించే పాఠాలు సులువుగా అర్థం కావడానికి తెలుగు, ఇంగ్లిష్ వర్ణమాలలు, గణితం, సైన్స్, సౌరకుటుంబం, ఇంద్రధనుస్సుతో పాటు పలు రకాల చార్ట్స్, ఆయిల్ పెయింట్స్ పాఠశాలలోని గోడలు, తరగతి గదుల్లో సొంత ఖర్చుతో వేయించారు. అవి విద్యార్థులను అమితంగా ఆకట్టుకుంటున్నాయి. హన్మంతాపూర్ కాంప్లెక్స్ హెచ్‌ఎం బాలకుమార్ గురువారం పాఠశాలను సందర్శించి.. వారిని అభినందించారు.

షార్ట్‌సర్క్యూట్‌తో గుడిసె దగ్ధం



దేవరుప్పుల: దగ్ధమైన గుడిసె



కాలిపోతున్న వరికోత యంత్రం

దేవరుప్పుల: నిలువ నీడ కోసం వేసుకున్న గుడిసె విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైన సంఘటనలో ఓ గిరిజన కుటుంబం ప్రాణాపాయం నుంచి బయపడిన సంఘటన చింతబాయితండాలో చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే.. మండలంలోని ధారావత్‌తండా పరిధి చింతబాయి తండాలో కునుసోతు యాదనాయక్ కుటుంబం గుడిసెలో జీవిస్తుంది. బుధవారం రాత్రి వేసవి తాపానికి ఉక్కపోత భరించలేక కుటుంబంతో సహా ఆరుబయట నిద్రిస్తున్నారు. ఈ క్రమంలోనే గుడిసెలో విద్యుత్‌షార్ట్‌సర్క్యూట్‌తో నిప్పంటుకొని గుడిసె కాలిపోగా గ్యాస్ సిలిండర్ పేలడంతో ఇంటి సామగ్రి ధ్వంసమైంది. ఈ సంఘటన వల్ల ప్రాణపాయం తప్పినప్పటికి ఇటీవల ధాన్యం దిగుమతి డబ్బులు రూ.50 వేలు, మూడు తులాల బంగారం, కట్టుబట్టులసైతం బూడిదయ్యాయని బాధితురాలు ఆశవర్కర్ విజయ వాపోయింది. ఈ విషయమై సమాచారం మేరకు గురువారం తహసీల్దార్ ఎడ్ల రవీందర్‌రెడ్డి, సర్పంచ్ గేమానాయక్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు.

మంత్రి పరామర్శ..

ప్రమాదవశాత్తు నిప్పంటుకొని గుడిసె కాలిపోగా నిరాశ్రయులైన బాధిత కుటుంబాన్ని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పరామర్శించి ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామంలో ఎంపికచేయబోయే డబుల్‌బెడ్రూం ఇచ్చేలా చర్యలు చేపడుతామన్నారు.

వరికోత యంత్రం..

లింగాలఘణపురం: మండలంలోని చీటూరులో గురువారం విద్యుత్ షాట్‌సర్క్యూట్‌తో అదే గ్రామానికి చెందిన ఐలేని అనిల్‌రెడ్డి వరికోత యంత్రం దగ్ధమైంది. నోముల సోమయ్యకు చెందిన వరి కోసం దుకు అనిల్‌రెడ్డి వరికోత యంత్రం తీసుకెళుతుండగా విద్యుత్ తీగలు కిందికి ఉండడంతో, యంత్రం టాప్‌కు తీగలు తగిలి మంటలు లేచాయి. వెంటనే అనిల్‌రెడ్డి అప్రమత్తమై కిందకు దిగాడు. ఎస్‌ఎస్–4 ట్రాన్స్‌ఫార్మర్‌కు ఆన్ ఆఫ్ లేకపోవడం, ఎగ్రిఫీజులు లేకుండా డైరెక్టుగా కనెక్షన్ ఉండడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోకపోవడంతో ప్రమాద తీవ్రత ఎక్కువైందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు.

సంక్షేమ పథకాలను గడపగడపకూ తీసుకెళ్లాలి



కొడకండ్ల: మాట్లాడుతున్న సిందె రామోజీ



జఫర్‌గఢ్: మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యురాలు బేబి

కొడకండ్ల: రాష్ట్రంలో సీఎం కేసీఆర్ సారథ్యంలోని తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను బీఆర్‌ఎస్ కార్యకర్తలు గడపగడపకూ వెళ్లి వివరించాలని మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు సిందె రామోజీ కోరారు. గురువారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వెనుకబడిన కొడకండ్ల మండలంపై మంత్రి దయాకర్‌రావు ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ఎనలేని అభివృద్ధి పనులు మంజూరు చేసి ప్రగతి పథంలో పయనింపజేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ చైర్మన్ రాము, ఈజీఎస్ డైరెక్టర్ యాకయ్య, ఆర్‌ఎస్‌ఎస్ కన్వీనర్ వెంకటేశ్వర్‌రావు, సర్పంచ్ మదుసూధన్, మార్కెట్ డైరెక్టర్ అమరేందర్‌రెడ్డి, విజయమ్మ, సతీష్‌గౌడ్, సుధీర్‌రెడ్డి, ఉమేందర్‌రెడ్డితోపాటు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ ఆత్మీయ సమావేశం

జఫర్‌గఢ్: రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా కార్యకర్తలు కృషి చేయాలని జెడ్పీటీసీ సభ్యురాలు ఇల్లందుల బేబి శ్రీనివాస్ కోరారు. మండలంలోని తిడుగులో బీఆర్‌ఎస్ గ్రామ స్థాయి ఆత్మీయ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం బీఆర్‌ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు పల్లెపాటి జైపాల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కనకయ్య, మహేంద ర్‌రెడ్డి, శంకర్, రవి పాల్గొన్నారు.